# "తెలివి"

"తెలివంటె ఎలాగుండాలంటే" అంటూ మొదలెట్టాడు అప్పారావు పొద్దునే, అప్పటికింకా బాగా తెల్లవారలేదు. ఇరుగూ పొరుగూ ఆడంగులు కళ్ళాపిచల్లి ఇళ్ళ ముందు ముగ్గులు పెట్టుకుంటున్నారు.

అప్పారావు మొదట్లో కిళ్ళీ దుకాణంపెట్టి ఆ తర్వాత సైకిలుషాపు పెట్టి ఢక్కామొక్కీలుతిని, రాటుదేరి, రాజకీయాల్లోనలిగి ఘటికుడనిపించుకున్నాడు. ఇప్పుడు ప్రస్తుతం పెద్దల ఆదేశాన్ననుసరించి మకాం ఆ వీధిలోకి మార్చాడు. ఆ వీధిలో అంతా మధ్యతరగతి వాళ్ళు జీవిస్తున్నారు. రాజకీయాలకు ఆయువుపట్టు మధ్య తరగతి.

రోజూ బాగా పొద్దుపోయేవరకూ అప్పారావు తన తాలూకు వాళ్ళందర్నీ చేరదీసి మీటింగు పెడతాడు. తెల్లవారకుండా కనుచీకటి వుండగానే ఆ వీధిలో వాళ్ళందరికంటె ముందు లేస్తాడు. లేవగానే స్నానం చేసి శుభ్రంగా ముస్తాబయి వీధి గుమ్మంలో కూర్చుంటాడు. అప్పటికే అతని తాలూకు వాళ్ళంతా అక్కడకుచేరి వుంటారు. అప్పుడు మరో మీటింగు పెడతాడు. ఆ మీటింగు బాగా పొద్దుపోయే వరకూ సాగుతుంది. అతని మీటింగులోకి రాని విషయం అంటూ వుండదు. ఆనాటి చర్చనీయాంశం "తెలివి" గురించి,

"ఈ జనానికి బొత్తిగా తెలివి లేదురా. గొర్రెలమంద లాగు న్నారు" అన్నాడు రాయుడు.

రాయుడు ఎందుకిలా అన్నాడో అక్కడున్నవాళ్ళంతా గ్రహించేశారు. ఎలక్షను పూర్తయిన కొత్తరోజులు_ మళ్ళీ జనం పాతవాళ్ళనే బలపర్చారు. పైగా తమ బలం మునుపటి కంటె బాగా తగ్గిపోయింది. ఈ జనాన్ని తమ పక్షానికి తిప్పటం ఎలా అని తమ నాయకులు సతమతమయి పోతు న్నారు.

"ఉంటే మళ్ళీ ఈ బురఖారాయుళ్ళకే వేస్తారంటావా ఓటు" అన్నాడు రంగన్న.

"అసలిదంతా పెద్ద మోసం" అన్నాడు శివయ్య.

"ఇవరంగా చెప్పరాదూ అదేందో" అన్నాడు వెంకయ్య.

"కాకపోతే ఏందిరా. ఈ ఎన్నికలు అంతా బూటకం. డబ్బులేనివాడు ఎన్నికల్లో నిలబడి గెలవడా? అసలు డబ్బు లేందే ఈ ఎన్నికలు జరుగుతాయా అంట. ఓటర్ల చుట్టూ తిర గాలి. అందుకు మనుసులు కావాలి. ఈ ళ్ళందర్నీ మేపాలి. తెలివుండి, సమర్థతవుండి, చదువుకున్నవాడు నిలబడి గెలవ గలడా? డబ్బున్నవాళ్ళు, ప్రభుత్వం ఒకటి. ఈ ళ్ళిద్దరూ రాజ్యం ఏలుతున్నారు. వీళ్ళ చేతుల్లో జరిగే ఎన్నికలు న్యాయంగా జరుగుతాయంటావా. ప్రభుత్వం మార్చాలి అంటె తెలివితక్కువవాళ్ళని గద్దెెక్కించమనా అర్థం. అసలు జనానికి లేనిపోనివన్నీ మప్పటం కాకపోతే ఆళ్ళకి రాజకీ

యాల్లో ఏంపని చెప్పు" అన్నాడు శివయ్య, అక్కడికి తా మేదో ఈ జనం కంటె పై వాళ్ళం అన్నట్టుగ.

"అసలుసిసలు తెలివంటె ప్రభుత్వం ఏం చేస్తూందో ఏం చెయ్యాలనుకుంటుందో జనానికి తెలియకూడదు. అదీ తెలివంటే" అన్నాడు అప్పారావు.

"ఆ తెలివి ఈళ్ళ కెక్కడిదిరా. అంతా పబ్లిక్కే, పని జరిగినా జరగకపోయినా ముందు బజారు కెక్కాల్సిందే." అన్నాడు శివయ్య.

అప్పారావు చేతినిండా పని కావాలి. సమరత తెలివి ఋజువు చేసుకోవాలి. లేకపోతే తనవాళ్ళు తన్ని నియమించిన ప్రయోజనమే శూన్యం అయిపోయింది _ అప్పారావుకి చేతి నిండా పని కల్పించి అతని తెలివితేటలు నలుగురికి ప్రదర్శింప చేసి తద్వారా ఆ చుట్టుపక్కల వాళ్ళందర్ని అతని ప్రాపకం లోకి లాంగదియ్యటానికి అప్పారావుకి అండగా నిలబడ్డ పెద్ద ఘటం సింగన్న, సింగన్న పచ్చి నెత్తురుతాగే రౌడీ. అతని చేతికింద అనేకమంది అనుచరులున్నారు. సింగన్న బాధకు పడితే అప్పారావు లంఖణానికి దింపుతాడు జనాన్ని. ఇదంతా రహస్యం. పైకి మాత్రం సింగన్నకి అప్పారావుకి అభిప్రాయ భేధాలుంటాయి. అప్పారావు కొంత సౌమ్యత ప్రదర్శిస్తాడు. అప్పారావువైపుకు జనాన్ని నెట్టటానికి సింగన్న తన శక్తి యుక్తులన్నీ ధారపోయటానికి సిద్ధపడివున్నాడు. ఈ జనాన్ని గొర్రెల మందకింద జమకట్టి సింగన్న తోడేలులా మీదపడు తూంటే అప్పారావు వేటకుక్కలా దాన్ని తరిమేసి ఈగొర్రెల

ముందని కాచేవాడన్నమాట. అంత భయంకరుడైన సింగన్నా అప్పారావు గుడ్లెర్రజేసి హూంకరించేసరికి తోక ముడిచేస్తాడు. అలాంటి సింగన్నని ఎదిరించటానికి అవసరమైన ట్రిక్కులు, జీవితపద్ధతులు అప్పారావు నేర్పుతాడన్నమాట. అప్పారావు పేరు చెబితే సింగన్న నోరు మూసేస్తాడు. జనాన్ని హడలెత్తించే సింగన్నని అప్పారావు నోరు మూయిస్తాడంటే అప్పారావు యింకెంత తెలివైనవాడో తేల్చుకోవాలి జనం.

ఇది అసలు ప్లాను.

ఈ పథకాన్ని ఆచరణలో పెట్టాడు సింగన్న. జనాన్ని తమ మూ నాన తాము బ్రతక్కుండా అప్పారావుపై పుకి నెట్టటానికి వేట మొదలుపెట్టాడు.

అప్పారావు పనంతా సాయంత్రం మీటింగులు పెట్టి చుట్టుపక్కల జనానికి వినబడేటట్టుగా ఉపన్యాసాలివ్వటం, తెలివి ప్రదర్శించటం, అంతే! మిగతా కార్యక్రమం అంతా, అంటే అప్పారావు తెలివితేటల్ని ఉపయోగించుకునే సదవకాశం జనానికి కల్పించే బాధ్యత సింగన్నది.

ఈ పథకం ప్రకారం దాడి ఆరంభం అయిన పది రోజులకి ఓనాడు ఉదయం అప్పారావు అదృష్టం పండి మొదటి బోణీగా ఓ కేసు కాళ్ళదగ్గరకి వచ్చింది.

మామూలుగా పొద్దున్నే అప్పారావు మీటింగు జోరుగా సాగిపోతూంది. అప్పారావు అంతర్జాతీయ రాజకీయాల గురించి చెబుతున్నాడు. సభికులు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. అంతటి సమర్థులైన సభికులువేసే క్లిష్టమైన

ప్రశ్నలకి అప్పారావు ఎంతో లోతుగా తీవ్రంగా ఆలోచించి జవాబు చెబుతూన్నట్టుగా కనిపిస్తున్నాడు.

నడివయస్సు వితంతువు. ఒకావిడ చంపని తాడిలా ఎదిగిన కుర్రాడిని ఎత్తుకుని వచ్చి అల్లంత దూరంలో వినయంగా నిలబడి కుర్రాడ్ని కిందకు దింపి దండం పెట్టింది.

అక్కడున్న వాళ్ళంతా ఓసారి సర్దుకుని కూర్చున్నారు. గొంతులు పెద్దవిచేసి ముఖ్యమైన సంగతులు మాట్లాడుకుంటున్నట్టు ఆవిడ్ని కాసేపు ఆగమన్నట్టు సాంజ్ఞ చేసి పోజుపెట్టి బిగుసుకుపోయి సిగరెట్టు కాలుస్తూన్న అప్పారావుకి వంగి వంగి దండాలు పెట్టుకుంటూ అక్కడ్నించి వాళ్ళు నిష్క్రమించేసరికి గంటన్నరపైగా పట్టింది. అప్పటి వరకూ ఆ వితంతువు ఓపిగ్గా అలాగే నిలబడిపోయింది.

వాళ్ళా వెళ్ళగానే అప్పారావు తనకి తొందరపని వున్నట్టు, ఎక్కువసేపు ఉండటానికి వీల్లేదన్నట్టు తొందర చేస్తూ "ఏవిఁటమ్మా... మీ పని" అన్నాడు.

అప్పారావు కదిలించేసరికి ముందుగా కన్నీరు మున్నీరుగా ఏడిచేసిందావిడ. చుట్టుపక్కలంతా చీదేసింది. కట్టుకున్న చీర తడిసిపోయింది. దుఃఖాతిశయాన్ని దిగమింగి ఆవిడ తన బాధనంతా అప్పారావుతో వెళ్ళబోసుకుంది.

"మూడు బిందెలు నాయినా, దుక్కలాంటి బిందెలు. అల్లుడు పట్టుకొచ్చి యిచ్చాడు. ఒక్కొక్క బిందె ఏభై రూపాయలకు తక్కువ చెయ్యదు. అలాంటి బిందెలు... మూడు... అంటూ ఆవిడ పూర్తికామండానే మళ్ళీ దుఃఖం ముంచుకు రావటంతో ఆగిపోయి పెద్దగా చీదేసింది.

"బిందెలు ఎత్తుకుపోయారా ఎవరైనా, పోలీసు రిపోర్టు యివ్వకపోయారా" అన్నాడు అప్పారావు.

"ఎత్తుకుపోయినా బాధ లేకపోను నాయనా, ఏకంగా ఒకే ఏడుపు ఏడ్చి వూరుకునేదాన్ని."

"మరేమయిందమ్మా, చెప్పు త్వరగా" అంటూ తొందర చేశాడు అప్పారావు.

"దుక్కల్లాంటి బిందెలు, అవసరమంటూ మనిషన్న తర్వాత రాకుండా ఉండదు. పేదముండని. డబ్బులేక అవసరానికి కుదువ పెట్టుకున్నా నాయనా."

"ఏం చేశారు?"

"పక్కనున్న షావుకారు లేడు నాయనా?"

"ఆఁ ఎవరూ, బుచ్చయ్య"

"ఆఁ ఆ బుచ్చయ్యే. చల్లగా మాటలు చెప్పి ఒంద రూపాయలు ఇస్తానని చెప్పి నమ్మించి బిందెలు పట్టుకుపోయి పాతిక రూపాయలు చేతిలో పెట్టాడు. మిగతాది తర్వాత యిస్తానని చెప్పాడునాయనా. ఇప్పుడుపోయి అడుగుతే అంత కాడు ఇవ్వను. ఇస్తానని చెప్పలేదు. అని అబద్ధం ఆడుతున్నాడు, నీ పాతికా నువ్వు తీసుకుని నా బిందెలు నాకిమ్మంటే ఇవ్వనంటున్నాడు నాయనా. ఇంతకంటె అన్యాయం ఎక్కడయినా ఉందా చెప్పు" అంటూ లబలబలాడిందామె.

అప్పారావు మనసులో అనుకున్నాడు. "బుచ్చయ్య లాంటివాళ్ళు యిప్పుడు చేడవాళ్ళు, వాళ్ళబారినుంచి కాపాడానికి మేం కావాలి. ఓట్లు మాత్రం మాకు వెయ్యకూడదు" అని.

"నీతో చెప్పుకుంటే తీరుస్తావని పనిమనిషి చెబితే వచ్చాన్నాయనా. ఈ అన్యాయం నువ్వే అరికట్టాలి. నీకు దండంపెడతా, పేదముండని."

ఇలాంటి అవకాశాన్ని వదిలిపెట్టేటంత తెలివితక్కువ వాడు కాడు అప్పారావు. ఆవిడ ఏడుస్తూ చెప్పటమూ, అతను తీవిగా కూర్చుని వినటమూ ఆ వీధిలో వాళ్ళంతా గమనించక పోలేదు. అప్పారావు యిది కనిపెడుతూనే వున్నాడు ఓ పక్క.

అప్పారావు సావకాశంగా ఎత్తుకున్నాడు. "చూశా వామ్మా. ఈ ప్రపంచం మీారు నాకంటె ముందు నుంచి చూస్తున్నారు. నే చెప్పేది బాగా అర్ధం అవుతుంది మీాకు... ఈ షాహుకార్లున్నారే వీళ్ళంతా డబ్బుకు దాసులు వాళ్ళకి డబ్బు మదంజాస్తి, వాళ్ళకెంతసేపూ పేదోళ్ళని దోచటమే పని. ఇంత చిన్న విషయం దగ్గర్నించి పెద్ద పెద్ద రాజ్యాలేలటం వరకూ ఈ డబ్బున్నవాళ్ళు చేసేపని పేదోళ్ళని దోచటం. ఈ పెట్టుబడిదారీ వర్గాలు నశిస్తేగాని ఈ దేశం బాగుపడదు. ఈ దేశం బాగుపడితేగాని మనం బాగుపడం.

ఈ పెట్టుబడిదారీ వర్గం ఉన్నంతవరకూ మనకి బాధలు తప్పవు. ఈ మాట నేను నెత్తీ నోరూ మొత్తుకుని చెప్పినా మీారు వినిపించుకోరు, సమయానికి జారిపోతారు. అవసరం వస్తే వాళ్ళనించి మిమ్మల్ని కాపాడ్డానికి మేం కావాలి. ఓటు మాత్రం వాళ్ళకి వెయ్యాలి" అంటూ వుపన్యాసం దంచేశాడు అప్పారావు.

ముసలావిడ గొంతు తగ్గించి "నాయనా ఉన్నమాట

చెప్పకపోవటమేం. ఈ ఎన్నికల్లో నేను ఎవరికీ ఓటు చేయ చేయలేదు: అంతా చెప్పారు కాని అసలు ఈ ఎన్నికలే నాకు సరిపడవు. అని చెప్పేశానా్నాయనా” అందావిడ.

అప్పారావు ఆశ్చర్యంగా “ఎందుకని?” అన్నాడు తెలుసుకోవాలనే ఉత్సాహంతో.

“అంతా బూటకం నాయనా. ఇన్నాళ్ళు ఓటు చేశా” గెల్చినవాళ్ళు ఏం చేశారు? అయినా మూలపడి వుండేవాళ్ళం మాకెందుకు ఈ గొడవలు.

“అదేమిటమ్మా, దేశంలో పెద్దవాళ్ళంతా ప్రజా స్వామ్యం గొప్పదంటూంటే.”

ముసలావిడ గట్టిగా ఓమారు చీదేసి “ఆ వల్ల కాదు, చచ్చినోళ్ళని బ్రతికించటం, చంపటం ఇదేగా ఈ ఎలక్షన్లు. ఎందుకొచ్చిన రొష్టు ఇదంతా ఎవడో ఒకడు అక్కడకూర్చోని పరిపాలిస్తే పోదూ, వాడు చెప్పినట్టు జనం వింటే సరిపోయె.”

ఈ ముసలావిడి అభిప్రాయాలకి తెను అభిప్రాయాలకి ఉన్న సాదృశ్యాన్ని పోల్చుకుని అప్పారావు ఉత్సాహంగా యింకా ఆవిడచేత వాగించాలని అనుకున్నాడుగాని ముసలావిడ మరోసారి ప్రతేయపడి అప్పటికిప్పుడు అతగాణ్ణి తీసుకుని షాహుకారింటికి తీసుకుపోయింది.

అప్పారావుని చూడగానే షాహుకారు భక్తి ప్రప త్తులు ప్రదర్శించుకుంటూ ఎదురొచ్చి ఆహ్వానించాడు.

అప్పారావు సూటిగా అసలు విషయం అడిగేసరికి షాహుకారు వంగివంగి దండాలు పెట్టుకుంటూ “అంతకంటె

నేను యిస్తానని చెప్పలేదు బాబయ్యా ప్రమాణంచేసి చెబుతున్నాను. ఆవిడ వినటం పొరబాటు" అన్నాడు.

ముసలావిడ మళ్ళీ ఏడుపు మొదలుపెట్టింది.

అప్పారావు వారిస్తూ "ఏవీఁ ఆ బిందెలిలా పట్టుకు రండి" అన్నాడు.

షాహుకారు బిందెలు తెచ్చి అప్పారావు ముందు పెట్టాడు. నల్లబడిపోయి మసికొట్టుకుపోయి వున్నాయవి.

అప్పారావు సూటిగా అడిగాడు. "అయితే షాహుకారుగారూ ఈ రెండు బిందెలు పాతికరూపాయల కంటె ఖరీదు చెయ్యవంటారు అంతేనా?" అని.

"చెయ్యవండి" అన్నాడు షాహుకారు సంగినంగిగా.

అప్పారావు జేబులోంచి ముప్ఫయి రూపాయలు తీసి షాహుకారు చేతిలో వుంచుతూ వీధినపోయే కూలీని పిల్చి "ఈ రెండు బిందెలూ మా ఇంటిలో పడెయ్యరా" అన్నాడు.

షాహుకారు బిత్తరచూపులు చూస్తూంటే "నీసొమ్ము నీకు ముట్టింది. పైగా ఇంకో అయిదు రూపాయలు ఎక్కువే యిచ్చాను చూసుకో యిక మాట్లాడకు. ఇలాంటివి సింగన్న చెవిని పడితే బిందెలేకాదు అసలు నీ బ్రతుకే అంతమయిపోతుంది. ఇంకెప్పుడూ ఇలా పేదోళ్ళని ఏడిపించకు" అని నాలుగు చివాట్లు వేసి యివతలకు వచ్చేశాడు.

ముసలావిడ చేతిలో ఇరవై రూపాయలు ఉంచుతూ "ఇప్పుడు మీకు తృప్తిగా వుందా. ఎప్పుడూ వీళ్ళని నమ్మకండి. నిజానికి ఈ ఆనందం నేను పొందుతున్నాను. ఎందుకో తెలుసా. మీరు పేదలు, అవసరంలో వున్నారు, పేద

వాళ్ళని ఆదుకోవటమే మా ఆశయం. ఇంకెప్పుడూ యిలా మోసపోకండి" అంటూ హితబోధ చేసి వెళ్ళిపోయాడు అప్పారావు.

తగాయిదా లేకుండా దక్కిందే చాలనుకుని షాహుకారు అక్కడికక్కడే సరుకుని అయినా మనసు ఉండబట్టలేక ముసలమ్మవైపు తీవ్రంగా చూసి తుపుక్కున ఉమ్మేసి తలుపు ధభీమని వేసుకున్నాడు.

* * *

రాత్రి సమావేశంలో జరిగిందంతా చెప్పి "దెబ్బకు రెండు పక్షులు. మూడు బిందెలు ఒందరూపాయిలకు తక్కువ చెయ్యవు. ఏభై రూపాయలకు లాగేశాం, తప్పులేదు. మోసాన్ని మోసంతోనే ఎదుర్కోవాలి. ఈళ్ళే తెలివైన వాళ్ళు అనుకున్నారు. షాహుకారు మాత్రం ఆడే వ్యవహార్త అనుకున్నాడు. దబాయించి అడుగుతే నోరెత్తితే ఒట్టు" అన్నాడు అప్పారావు.

తూర్పు బిందెలురా. ఒందరూపాలకి దమ్మిడీ తక్కువ చెయ్యవు. దుక్కల్లాగున్నాయి" అన్నాడు వెంకయ్య చీకట్లోనే బిందెలు తడిమిచూసి.

అక్కడున్న వాళ్ళంతా "ఓరి వెర్రిదద్దమ్మల్లారా" అన్నట్టుగా జనాన్ని ఉద్దేశించి పెద్దగా నవ్వటం ఆ వీధిలో వాళ్ళందరికీ వినబడింది.

* * *

తెల్లవారి లేస్తూనే తలుపు తట్టిన చప్పుడుకు విసుక్కుంటూ లేచి తలుపు తీసేసరికి ఎర్రటోపీలు చూపుని చెదరగొట్టి, అప్పారావు కంగారు తిని కళ్ళు నులుపుకున్నాడు.

"ఇల్లు సోదా చెయ్యాలి. దొంగ సొమ్ము నీ యింట్లో ఆచూకీ దొరికిందంటూ" వాళ్ళు తీసుకుని లోపలికెళ్ళి పది నిముషాల్లో మూడు బిందెలూ తెచ్చి ఇవతలపడేసి పట్టుకుపద పోలీసు స్టేషనుకి అన్నారు.

అప్పారావుకి నిద్రమత్తు పూర్తిగా వదిలిపోయింది.

దారిలో పోలీసు ఎగతాళి చేస్తున్నదీ హితబోధ చేస్తున్నదీ, అంతుపట్టకుండా అన్నాడు "అవునయ్యా పాతబిందెలు కొనేటప్పుడు వీటిమీద ఏముందో చూసుకోవద్దూ. వాటిమీద యజమాని పేరు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంటే కళ్ళు పోయాయా, ఏం తెలివయ్యా! ఇప్పుడు బిందెలూ పోయె డబ్బూ పోయె, ముసలమ్మ తనకేమీ తెలీదంటుంది కాని తెలిసే షాహుకారుకి అంటగట్టాలని చూసిందేమోనని నా అనుమానం" అంటూను.

Story of subtle deception
The party that speaks for the poor
is treated as criminal!